అధ్యాపక పోస్టు భర్తీకి నేడు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-మోర్తాడ్

మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 సెమిస్టర్ కామర్స్ సబ్జెక్టు బోధించడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సెమిస్టర్ బోధనకు పీజీలో 50 శాతం నెట్ సెట్ పిహెచ్డి బోధనలో అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తిగలవారు ఈనెల 21 కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా జిరాక్స్ సెట్ తో పాటు తమ స్టడీ, ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్‌వి తీసుకురావాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

గవర్నర్ ప్రమాణ స్వీకారం

హాజరైన ప్రభుత్వ సలహాదారు

నవతెలంగాణ-కామారెడ్డి


గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న షబ్బీర్‌అలీ

తెలంగాణ ఇన్‌ఛార్జి గవర్నర్‌గా జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. బుధవారం ఉదయం 11 గంటల 15 నిమిషాలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేసారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాధాకృష్ణన్‌తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన గవర్నర్‌ను మహమ్మద్ అలీ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌డీసీసీబీలో అవిశ్వాసానికి తెర

- చైర్మన్ పదవికి రాజీనామా చేసిన పోచారం భాస్కర్‌రెడ్డి
- చైర్మన్‌గా వైస్ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి ఎన్నిక లాంఛనమే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



ఎన్‌డీసీసీబీలో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి తెరపడింది. నేడు(గురువారం) పోచారం భాస్కర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు సర్వం సిద్ధం చేయగా.. ఆయన బుధవారం రాజీమాన చేయడంతో వైస్ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి చైర్మన్‌గా ఎన్నికవడం ఇక లాంఛనం కానుంది.

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జోరుగా వలసలు పెరుతున్నాయి. ఈ క్రమంలో మున్సిపల్, మండల ప్రజాపరిషత్, సొసైటీల చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి. అయితే పలువురు చైర్మన్‌ను కోర్టులను ఆశ్రయిస్తూ అవిశ్వాసంపై స్టే పొందారు. అయితే ఎన్‌డీసీసీబీలో వైస్ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది డైరెక్టర్‌లు చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డిపై అవిశ్వాసం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో భాస్కర్‌రెడ్డి కోర్టును ఆశ్రయించినా ఊరట లభించలేదు. ఆయన వేసి ఫిర్యాదును తిరస్కరించింది. దీంతో 15 రోజులుగా జరుగుతున్న ఈ అవిశ్వాసానికి గురువారం సర్వం సిద్ధం చేశారు.

ఎన్డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డిపై అవిశ్వాసం చేపట్టాలని ఈ నెల 5న డీసీసీబీకి చెందిన 15 మంది డైరెక్టర్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నోటీసులు అందజేసి క్యాంపునకు తరలివెళ్లారు. 15 మంది డైరెక్టర్లు పది రోజుల క్రితమే క్యాంపునకు వెళ్లారు. మెజారిటీ డైరెక్టర్లు అవిశ్వాసానికి మద్దతుగా నిలవడంతో ఎట్టి పరిస్థితుల్లో ఆవిశ్వాసం నెగ్గుతుందనే నమ్మకంతో ఉన్నారు.


భాస్కర్‌రెడ్డి


రమేశ్‌రెడ్డి

అటువంటి పరిస్థితుల్లో అనుహ్యంగా చైర్మన్ భాస్కర్‌రెడ్డి కోర్టు మెట్లు ఎక్కడంతో బుధవారం న్యాయస్థానం పోచారం భాస్కర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును తిరస్కరించింది. దాంతో పోచారం భాస్కర్ రెడ్డి పదవి కోల్పోయే అవకాశాలున్నాయని చర్చలు వినిపించాయి. ఇప్పటికే డీసీసీబీ చైర్మన్ పదవి కోసం, క్యాంపు రాజకీయాలు నడిచాయి. అనేక పరిణామాల అనంతరం వారు నేడు నేరుగా డీసీసీబీ కార్యాలయానికి చేరుకోనున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందు నుంచి చెబుతున్నట్టు పోచారం భాస్కర్‌రెడ్డి తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. వైస్ చైర్మన్‌గా ఉన్న కుంట గంగారెడ్డి చైర్మన్‌గా ఎన్నిక ఇక లాంఛనమే.

చైర్మన్ పదవికి పోచారం భాస్కర్‌రెడ్డి రాజీనామా

అవిశ్వాసం వేళ.. ఎన్‌డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం కో ఆపరేటీవ్ కమిషనర్‌కు తన రాజీమానా లేఖను పంపారు. పదువులు కాపాడుకునేందుకు పార్టీలు మారుతున్న తరుణంలో.. పార్టీ కోసం భాస్కర్‌రెడ్డి తన పదవిని త్యాగం చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు.

జీపీ కార్మికుల సమస్యలపై నేడు చలో హైదరాబాద్

- విజయవంతం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ-జుక్కల్


మాట్లాడుతున్న సురేశ్ గొండ

గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇతరాత్ర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం హైద్రాబాద్‌లోని కమిషనరేట్ వద్ద నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ధర్నాకు కార్మికులు భారీగా తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జీపీ కార్మికులందరికి పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇస్తు గ్రాట్యుయిటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తు ప్రభూత్వానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జుక్కల్ మండల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అద్యక్షుడు వాగ్మారే గోవింద్, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందకపోతే నిలదీయండి

- మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే
- కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-నిజాంసాగర్

సంక్షేమ ఫలాలు అందకపోతే పాలకులను, అధికారులను నిలదీయాలని ప్రజలకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పిలుపునిచ్చారు. మండలంలోని గోర్గల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్ష పూరితంగా కార్యకర్తలపై కేసులు పెడుతుందని అన్నారు. ఎవరు కూడా భయపడొద్దని, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తేదీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి వాటిని అమలుపరచడంలో రేవంత్ సర్కార్ వెనుకంజలో ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, మాల్లూర్ సొసైటీ చైర్మన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, అచ్చంపేట సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, నారాయణ, గైని విటల్, మహేందర్, అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల కోసం కెమికల్ కంపెనీ ఎదుట ఆందోళన


కెమికల్ కంపెనీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో ఉన్న రాఘవ లైఫ్ సైన్స్ కెమికల్ కంపెనీలో సివిల్ వర్క్ కాంట్రాక్ట్ పనులు చేయించుకొని గత మూడు నెలల నుండి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేయడంతో రాజంపేట పట్టణానికి చెందిన రమేష్, ఇతర వ్యక్తులు కంపెనీ ముందు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ కంపెనీలో సివిల్ కాంటాక్ట్ పనులకు సుమారు 5 లక్షల రూపాయలు బిల్లు రావాల్సి ఉందని కంపెనీ నిర్వాహకులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని అప్పుచేసి పనులు చేస్తే వడ్డీ కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నానని ఆరోపించారు. కంపెనీ యాజమాన్యం ట్రాక్టర్, జెసిబి, ఇసుక, కంకర డబ్బులు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సుమారు గంట పాటు కంపెనీ ముందు ఆందోళన నిర్వహించి త్వరలో డబ్బులు చెల్లిస్తామని కంపెనీ యాజమాన్యం హామీ ఇవ్వడంతో అక్కడి నుండి వెళ్లిపోయారు.

ఎంపీ అభ్యర్థిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి


బాజిరెడ్డిగోవర్ధన్‌ను కలిసి పలువురు

నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన బాజీ రెడ్డి గోవర్ధన్‌ను కలిసిన ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాంను అందజేసి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెదడుతో గెలిపించుకుంటామని ఎడుపల్లి మండల నాయకులు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కలిసిన వారిలో మల్కాస్వామీ, తాడెం, ఇస్తారి, మై బుబ్, శ్రీరామ్, గడ్డం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాజీరెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

కుక్కల నియంత్రణకు పాటుపడాలి

- వీధి కుక్కల సంఖ్య తగ్గించేందుకు కుటుంబ నియంత్రణ కేంద్రాలు
- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

వీధి కుక్కల జనాభా తగ్గించడానికి (సంతానోత్పత్తి) కామారెడ్డి పట్టణంలోని రామేశ్వరపల్లి లో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేయనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చెప్పారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరములో నిర్వహించిన జంతు హింస నివారణ సంఘ సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి మునిసిపాలిటీతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి లలో కూడా ఈ కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాలను నడిపించేందుకు అవసరమైన నిధుల కోసం మునిసిపాలిటీ మాత్రమే గాక జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావలసినదిగా విజ్ఞప్తి చేశారు. కుక్కల ప్రేమికులు తమ పెంపుడు కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలతో పాటు రేబిస్ వాక్సిన్ వేయించి కుక్క కాటు, కుక్కల నియంత్రణను పాటుపడాలని కోరారు. మూగజీవాలు, వీధి కుక్కలను హింసించుట, వేధించుట చేయరాదని, వాటిని చంపరాదని, చనిపోయిన కళేబరాలను తరలించడంలో మునిసిపల్ సిబ్బంది, పంచాయతి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వేసవిలో జంతువులు , పక్షుల దాహార్తికి ఆరు బయట నీటి సదుపాయం, గింజలు, ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు చెత్తను బయట వేయరాదని సూచించారు. జంతువులను కాపాడేందుకు ప్రభుత్వం చట్టాలు చేసిందని, వాటిని కఠినంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అన్నారు. జంతువులను రవాణా చేసేటప్పుడు బాధ కలిగించకుండా జాగ్రత్తగా తరలించాలని జంతు హింస నివారణ నిబంధనలు పాటించాలని అన్నారు. . విద్యార్థులను పశు వైద్య కేంద్రాలకు తీసుకెళ్లి మూగజీవాలకు అందిస్తున్న వైద్య సహాయం, జంతు సంరక్షణపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి సింహ రావు, సభ్యులు క్యాతం సిద్దిరాములు, ,జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ రెడ్డి , మునిసిపల్ కమీషనర్ సుజాత, జిల్లా పరిషద్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, డీఈఓ రాజు, వాణిజ్య పన్నుల అధికారి రవి కుమార్, ఎస్.ఐ. సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల వేతనం చెల్లించాలి

- ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- డిఎంహెచ్వో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి


వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు, నాయకులు

కామారెడ్డి జిల్లా ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మూడు నెలల వేతనం చెల్లించాలని కోరుతూ బుధవారం కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి వేతనాలు రావడం లేదన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిం చాలని, చాలీచాలని వేతనంతో రోజులు గడుస్తున్నాయని, నూతన ప్రభుత్వమైన కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకు సేవ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న ఆల్‌ఎన్‌హెచ్ ఎంల సమస్యలను పరిష్కరించా లన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.బాలరాజ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్.దశరథ్, ఎన్‌హెచ్‌ఎం స్కీం ఉద్యోగులు రమణ, సిద్ధార్థగౌడ్, రాజు, బాలకృష్ణ, భరత్, స్వాతి, గీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

బోరులో నుంచి కంపెనీ కలుషితనీరు

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ సమీపంలో ఓ కెమికల్ కంపెనీ చుట్టు పక్కల ఉన్న బోరులో నుంచి కంపెనీకి సంబంధించిన కలుషిత నీరు వస్తుందని స్థానిక వ్యవసాయదారులు ఆరోపించారు. ఒక రైతు తెలిపిన వివరాల ప్రకారం కంపెనీ చుట్టుప్రక్కల ఉన్న మూడు బోరు బావులలో కలుషిత నీరు వస్తున్నాయని ఆ నీళ్లు పంట పొలాలకు తప్ప తాగడానికి ఉపయోగించడం లేదన్నారు. గతంలో బోరు నీళ్ల తాగేవాళ్ళమని కలుషిత నీరు రావడం కారణంగా ఇంటి నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నామన్నారు. కొన్ని సందర్భాలలో నీటిలో నుంచి వాసన వస్తుందని కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా కంపెనీ నీరు భూమిలోకి వెళ్ళడం లేదని మీ బోరుబావిలలో కలుషిత నీరు వస్తే మేము ఏం చేయాలని తెలిపినట్లు తెలిపారు. ప్రస్తుతం కంపెనీ చుట్టుపక్కల వస్తున్న కలుషితనీరు భవిష్యత్తులో ఇతర గ్రామాలకు పాకె అవకాశం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు ఆ కంపెనీ వాసన గ్రామాలకు విస్తరిస్తున్న కెమికల్ వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు భూగర్భ జలాలు సైతం భవిష్యత్తులో కలుషితం అయ్యే ప్రమాదం ఉండడంతో భవిష్యత్తులో మంచినీరు దొరకక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


బోరు నుంచి కలుషిత నీరు

సేదతీరుతూ.. దాహం తీర్చుకుంటూ


- చెట్లు కింద సోడాకు భలే గిరాకీ
- ఎండ నుంచి ఉపశమనం పొందుతున్న ప్రయాణికులు, బాటసారులు

నవతెలంగాణ-వర్ని

రోజు రోజుకు ఎండలు ముదురుతున్నాయి. ఉదయం పది దాటితే ప్రజలు భయటకు వెళ్లడానికి జంకుతున్నారు. వాహనదారులు, బాటసారులకు ఎండకు పచ్చని చెట్లు శ్రీరామ రక్షగా నీడకు సేద తీరుతున్నారు. బాన్సువాడ నుంచి నిజామాబాద్, చందూర్ నుంచి బోధన్, వర్ని నుంచి బోధన్ ప్రజలు ప్రయాణం చేసిన ప్రధాన రహదారులకు ఇరు వైపుల గుంపుగా చెట్లు ఉండటంతో అక్కడ వాహనాదారులు, బాటసారులు ఆగి చల్లని నీడను పొందిన తదుపరి ప్రయాణం చేస్తున్నారు. అమ్మ చెట్ల నీడ ఎంత చల్లగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు చెట్లే గొడుగుగా మారాయని ప్రజలు అంటున్నారు.

సోడాకు మంచి గిరాకీ..

వేసవి కాలం అంటే ముందుగా గుర్తు వచ్చేది చల్లని ఆరోగ్య మైన గోలి సోడ. రహదారి పక్కన ఎక్కడ పెద్ద చెట్లు ఉంటాయో అక్కడ సోడా తోపుడు బండ్లు ఉంటాయి. నీడకు ఆగిన ప్రయాణికులు సోడా తాగి మరింత హాయిని పొందుతున్నారు. దీంతో వేసవిలో చిరు వ్యాపారం చేసుకొనే సోడా బండ్లకు మంచి గిరాకీ కూడా అవుతుంది. సోడా అమ్మే రోజు 500 నుంచి 1000 రూపాయలు లాభంతో చిరువ్యాపారులు కుటుంబాల పోషణ కొనసాగుతుంది.


చెట్లకింద సేదతీరుతూ.. సోడ సేవిస్తున్న పలువురు ప్రయాణికులు

22నే మూల్యాంకన విధుల్లో పాల్గొనాలి : డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రంలో బోటనీ, జూలజీ, హిస్టరీ జవాబు పత్రాల మూల్యాంకన విధులు 24కు బదులు 22 శుక్రవారం నుండి ముందస్తుగా నిర్వహిస్తారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ బధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది వరకు నిర్ణయించిన విధంగా ఈ నెల 22న కామర్స్, కెమిస్ట్రీ జవాబు పత్రాల మూల్యాంకనం కూడా 22న ప్రారంభమవుతుందని అన్నారు. హిస్టరీ, బాటని, జువాలజీ సబ్జెక్టులు 24కు బదులు 22న మూల్యాంకనం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ మూల్యాంకనంలో పాల్గొనాల్సిన అధ్యాపకులకు ఇదివరకే ఆయా కళాశాలల లాగిన్లలో నియామక పత్రాలను ఇంటర్ బోర్డు నిక్షిప్తం చేసిందని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీ కళాశాలలలో, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో, బిసి రెసిడెన్షియల్ కళాశాలలో ఇతర అన్ని జూనియర్ కళాశాలలో వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు పైన తెలియజేసిన సబ్జెక్టు ల మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులను తమ విధుల నుండి 21న రిలీవ్ చేసి మూల్యాంకన కేంద్రంలో పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూల్యాంకన విధులకు అధ్యాపకులను రిలీవ్ చేయని ప్రిన్సిపాల్ ల పై , రిలీవ్ చేసినా విధులలో పాల్గొనని అధ్యాపకులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి ఇంటర్ బోర్డు సిద్ధంగా ఉందని రఘురాజ్ తెలిపిరు. కావున అధ్యాపకులు అందరూ తమకు కేటాయించిన మూల్యాంకన సబ్జెక్టుల లో శుక్రవారం రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూల్యాంకనం విధులలో పాల్గొనని అధ్యాపకుల విషయంలో ఇంటర్ బోర్డు గతంలో జరిమానాలు విధించిన విషయం తెలిసిందేనని, కావున మూల్యాంకన విధులు కేటాయించ బడిన అధ్యాపకులు తప్పనిసరిగా విధుల్లో పాల్గొనాలని ఆదేశించారు.

ఏ వన్ ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- జిల్లా ఆస్పత్రి ముందు ధర్నా



ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టిన కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, దోమకొండ, బాన్సువాడ, కామారెడ్డిలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలు, బాన్సువాడ, కార్మికులకు ఆరు నెలల వేతనాలను ఏ వన్ ఏజెన్సీ ఇవ్వాలని, వీటితోపాటు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని జిల్లా ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించరు. ఇప్పటికైనా డిఎంహెచ్వో, జిల్లా కలెక్టర్, నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులకు వేతనాలు లేక కిరాయి ఉన్న కార్మికులు ఇంటి అద్దె కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకొండ ఆస్పత్రిలకు చెందిన కాంట్రాక్టర్ల నుంచి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి.బాల్రాజ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులుఎల్. దశరథ్, హాస్పిటల్ కార్మికులు లక్ష్మి, సిద్ధ రాములు, రఫీక్, భైరమ్మ జమున, పూజ, అనిత, సునీత, శ్రీను, గంగాధర్, వీరేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పాపెట్టకుండా విధులకు డుమ్మా

టీచర్‌కు ఫైనల్ షోకాజ్ నోటీసులు జారీ

నవతెలంగాణ-కామారెడ్డిడెస్క్

ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన బిచ్కుంద మండలం మండల ప్రజా పరిషద్ పాఠశాల సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయురాలు ట్.కృష్ణవేణి కి ఫైనల్ షో కాజ్ నోటిస్ జారీ చేశామని జిల్లా విద్యాశాఖాధికారి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 నవంబర్ 2 నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరయ్యారని, ప్రస్తుతం విదేశాలలో ఉన్నారని విచారణ అధికారి తన నివేదికలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. సి.సి.ఏ. నిబంధనల మేరకు ఉద్యోగం నుండి ఎందుకు తొలగించరాదో సమాధానం ఇవ్వవలసినదిగా ఈ నెల 18 న తుది షో కాజ్ నోటీసు జారీ చేస్తూ, జిల్లా గజిట్ లో కూడా ప్రచురించామని, పది రోజులలోగా సమాధానం రాకపోతే సర్వీసు నుండి తొలగిస్తామని డీఈఓ తెలిపారు. కాగా ఏడాదిన్నరగా చెప్పాపెట్టకుండా విధులకు గైర్హాజరవుతున్నా.. విద్యాశాఖాధికారులు పట్టించుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

కీర్తి పురస్కార ప్రదానోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

2022 సంవత్సరానికిగాను జనరంజక విజ్ఞానం అంశం కింద నాగసూరి గౌరమ్మ సంజీవయ్య స్మారక పురస్కారం జనవిజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల రామ్మోహనరావుకు దక్కింది. బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం-హైదరాబాద్ లో కీర్తి పురస్కార ప్రదానోత్సవంలో విశ్వవిద్యాలయం ఉప కులపతి కిషన్ రావు , హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీయస్ రెడ్డి చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. వారికి పలువురు జేవీవీ నాయకులు అభినందించారు.



పురస్కారం అందుకుంటున్న రామ్మోహన్‌రావు

ఉర్దూ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్‌ను నిజామాబాద్ రూరల్ యువజన విభాగం నాయకులు సన్మానించినట్లు జక్రాన్‌పల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉన్నారు.



చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు మధుపాల్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించారు. కమిటీ చైర్ పర్సన్‌గా నస్రిమ బేగం, కన్వీనర్‌గా బద్రి మధుపాల్, సభ్యులుగా పత్రి నందిని (ఎస్సీ), మునిగంటి మౌనిక, గాజనబోయిన మమత, సుద్దపల్లి లత(ఎస్సీ), గణపురం సింధు, కట్ట విజయ, గోపు సంధ్య(ఎస్సీ), తమ్మల్ల లత, గుమ్ముల స్వప్న, పత్రి లత, జక్కుల రూప, కల్ల రాజేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, దామోదర్, లక్ష్మీనరసయ్య, గణేష్, కల్పన, సతీష్ పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- సాధన సమితి జాతీయ



మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరుశురాం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపో తుల పరశురాం డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలనే డిమాండ్‌తో దేశవ్యాప్తంగా గత సంవత్సరం జూలై 26 నుండి ప్రారంభమైన ఆందోళనలు నేటి వరకు కొన సాగుతున్నాయని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లనే బ్యాంకింగ్ వ్యవస్థ మొదలైందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిపై రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకు కోసమే స్వార్థం కోసం చూస్తున్నారే తప్ప దేశానికి రాజ్యాంగం రాసిన అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ఎందుకు ముద్రించడం లేదని ఆయన ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రిస్తామని ప్రకటిస్తారో వారికి తమ కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో టీఎస్ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేయాలి

- ఈరవత్రికి శుభాకాంక్షలు తెలిపిన సంఘ ప్రతినిధులు



అనిల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంఘ ప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, పద్మశాలి ముద్దుబిడ్డ ఈరవత్రి అనిల్‌కు తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ (మైనింగ్) కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కడంతో బుధవారం ముప్కాల్ పద్మశాలీ సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఈరవత్రి అనిల్ మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో పద్మశాలి సంఘ పెద్దలు చిల్క గోపాల్, పెంటు గంగాధర్, బోగ వెంకటరమణ, దాసరి నరేష్ తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 6 నుండి 9 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రవేశ పరీక్ష బీఎల్‌వీసి ఈటి -2024 కు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల కంజర్ల కళాశాల ప్రిన్సిపాల్ జి మాధవి లత తెలిపారు. పాఠశాల వారీగా ఖాళీ సీట్ల వివరాలు WWW.tswreis.acin వెబ్సైట్లో పొందుపరిచారని ఆసక్తిగల తల్లిదండ్రులు ఈ వెబ్సైట్‌ను సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అర్హత, ఆసక్తి గల తల్లితండ్రులు పై వెబ్సైట్ ద్వారా 100 రూపాయలు పరీక్ష రుసుం చెల్లించి ప్రవేశ పరీక్షకు విద్యార్థుల పేర్లను ఈనెల 23 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 21న నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

యాసంగిలో జిల్లా రైతాంగం పండించిన వరి ధాన్యం సేకరణ కోసం త్వరలోనే అవసరమైన అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం లక్షా 13967 హెక్టార్లు కాగా ఈసారి సాధారణానికి మించి లక్షా 66761 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారని కలెక్టర్ వివరించారు. 11.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా కాగా, అందులో 7.57 లక్షల మెట్రిక్ టన్నుల వరకు గంగా కావేరి, ఇతర సన్న రకాలు ఉన్నాయన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

సుమారు 4.15 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యం నిల్వలు చేతికందుతాయన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన పలువురు వ్యాపారులతో పాటు కొందరు స్థానిక వ్యాపారులు సైతం ఆయా ప్రాంతాలలో రైతులను నేరుగా కలిసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా స్థానిక అవసరాల కోసం కొందరు రైతులు కూడా తాము పండించిన పంట నుండి కొంత మొత్తాన్ని అట్టిపెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఈసారి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ కోసం మొత్తం 462 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వీటిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 417 కేంద్రాలు పని చేయనుండగా, ఐకెపి ద్వారా 39 , మెప్మా ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. త్వరలోనే అందుబాటులోకి రానున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు మాట్లాడుతూ బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే నిర్విరామ కృషి చేస్తున్నట్టు తెలిపారు. మండలంలోని అంకాపూర్ గ్రామ లాలన వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పట్టణ వెటర్నరీ ఆస్పత్రిలో బుధవారం నిర్వహించినట్టు పశు వైద్యాధికారి జియాయుద్దీన్, వెటర్నరీ అసిస్టెంట్ రోజాశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి మార్చ్, ఏప్రిల్, ఆగస్టు మసాల్లో ఎక్కువ గా వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన ఆవులు, గేదెలు పాల ద్వారా దూడలకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఈ వ్యాధి వల్ల పశువుల్లో 103నుండి 106 డిగ్రీల జ్వరం ఉంటుందని, నోటిలో పుండ్లు ఏర్పడి పశువు మేత మేయటం నీళు తీసుకోలేవని అన్నారు. నోరు గిట్టల మధ్యలో బొబ్బలు ఏర్పడటం 2-3వారాల్లో అవి చితికి పుండ్లుగా మారి చొంగ కారుతుందని, పాల ఉత్పత్తి తగ్గుతుందని చెప్పారు. వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో మండల పశువైద్య అధికారి సంతోష్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు మౌలానా, దయానంద్, గోపాల మిత్ర వాజీద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అత్యంత ముఖ్యమని మండల పశువైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని పడకల్ చందా మియా భాగ్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలలో ఇచ్చారు. కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది అశోక్, గోపాల మిత్రులు రాజ్ కుమార్, పోశెట్టి, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో 103 గేదెలు, 11 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు వేశామని మండల పశువైద్యాధికారి బాబురావు తెలిపారు.



సిరికొండ : టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరణ్య, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, చంద్రశేఖర్, సిబ్బంది సతీష్, గోపాల మిత్ర రంజిత్, వెంకన్న, విడిసి సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మైనారిటీ కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డిని నిజామాబాద్‌లో రూరల్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిరికొండ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, ఇబ్రహీం, హమీద్, అక్బర్, అనీస్, తదితరులు పాల్గొన్నారు.

22న తపాలాశాఖ మహామేళ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కోటార్మూర్ హనుమాన్ మందిరం వద్ద 22న శుక్రవారం తపాల శాఖ ఆధ్వర్యంలో స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మహామేళాను నిర్వహిస్తున్నట్లు జిడిఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. సబ్ పోస్ట్ ఆఫీస్ జిరాత్‌నగర్ పరిధిలోని పెర్కిట్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా టాటా జిఐసి యాక్సిడెంట్ పాలసీ, ఆర్పిఎల్ఐ ఇన్సూరెన్స్, పిఎల్ఐ ఇన్సూరెన్స్, ఎస్ఎస్ఎ అకౌంట్ ఖాతాలు, ఎస్‌బి, ఆర్‌డి అకౌంట్స్ కూడా తీస్తారని తెలిపారు. ఎస్‌బి పిఆర్ఎం అకౌంట్స్ తీస్తారని, పీఎం డబ్బులు ఇప్పిస్తామని, ఉపాధి హామీ కొరకు ఖాతాలు ఐపిపిబి తీస్తారని పేర్కొన్నారు. టిడి ఖాతాలు తీస్తారని అన్నారు. ప్రజలకు అవగాహన కలిగించడానికి మహామేళాను నిర్వహిస్తున్నట్టు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని బిపిఎంల బృందం తెలిపారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కాయితీ లంబాడీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాయితి లంబాడీల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని రాష్ట్ర లబాన బంజారా సమాజ్ సేవా సంఘం అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1985 నుండి ఉమ్మడి రాష్ట్రంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రభుత్వాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా లబాన లంబాడీలు, కాయితీ లంబాడీలు సాగు చేస్తున్న పోడుభూముల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. అయితే ఈ విషయమై గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ సమస్యలను విన్నవించినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈమేరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాయితి లంబాడిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాన్‌సింగ్‌నాయక్

వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

- బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ విజ్ఞప్తి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.పెళ్లిళ్ల, చదువు, హాస్పిటల్ ఖర్చుల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తే అదే అదునుగా వడ్డీ వ్యాపారులు కోట్లు విలువైన ఆస్తులను లక్షలకు సెల్ డిడ్ చేసుకుని కాజేయ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో వినాయక్ నగర్ కు చెందిన వడ్డీ వ్యాపారి వద్ద ఒక ప్రైవేట్ ఉద్యోగి కోటిన్నర రూపాయల విలువైన ఇల్లును, యాభై లక్షల రూపాయలకు సెల్ డిడ్ చేయించారన్నారు. దీనికి మూడు రూపాయల వడ్డీ నెలకు ఇస్తున్నారని, అయితే ఆ ఇంటిపై కన్నేసిన వడ్డీ వ్యాపారి ప్రైవేట్ ఉద్యోగిలేని సమయంలో వృద్ధ తల్లి తండ్రులను పచ్చి బూతులు తిట్టి ఇంట్లోని వస్తువులను బయటికి విసిరేయిస్తానని కిరాయి వాళ్లను సైతం ఇంటిని కాలి చేయాలని బెదిరించారన్నారు. దీంతో సదరు ప్రైవేట్ ఉద్యోగి తమకు తెలుపగా నగర ఏసిపి, నాల్గవ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో బిఎల్‌పి జిల్లా కన్వీనర్ కె.మధు, నగర్ కన్వీనర్ టి.రాజు, నాయకులు గోవింద్ పాల్గొన్నారు

ఈరవత్రిని సన్మానించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బుధవారం శాలువా, పూలమాలతో సన్మానించారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మొదటిసారిగా నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని పూలమాల శాలువతో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు గోర్తా రాజేందర్ తదితరులు ఉన్నారు.



అనిల్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

23నుండి భగత్‌సింగ్ వర్ధంతి స్మారక వారోత్సవాలు

- విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి స్మారక వారోత్సవాలను ఈనెల 23 నుండి సభలను 30 వరకు జరపాలని పిడిఎస్‌యూ, పీవైఎల్, ఇఫ్టు నాయకులు వనమాల సత్యం, జన్నారపు రాజేశ్వర్, జెల్ల మురళి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్ లో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల నిర్వహణకు ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ దేశంలో సామ్రాజ్యవాద దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాడని తెలిపారు. దేశంలో స్వదేశీ పాలకులే దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో పెడుతున్నారని అన్నారు. మరొక వైపు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని, దేశంలో నిరుద్యోగ పెరిగిపోయిందని , ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాలను ప్రయోగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నేడు సిఏఏ తీసుకువచ్చారని , కావున మోడీ మతోన్మాద విద్యా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని తెలిపారు. ఈనెల 23 నుంచి 30 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గొంట్యాల రమేష్, రాజు, విద్యాసాగర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత ఐదు రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతిచెందిన రెండు అనాథ శవాలకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంత్యక్రియలు నిర్వహించామని వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. 1వ టాణా సీఐ విజయ్ బాబు కోరగా బుధవారం దేవి థియేటర్ పక్కనగల సార్వజనిక్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం కాసుల సాయితేజ, మద్ది గంగాధర్, జయదేవ్, 1వ టాణా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానస రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇందూర్ పట్టణం 19వ డివిజన్ రిలయన్స్ చౌరస్తా కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో కిషోర్ యాజమాన్యం వారు నూతనంగా ఏర్పాటు చేసిన మానస రెస్టారెంట్ రెండోవ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. రెస్టారెంట్ నూతన హంగులతో అందరికి అందుబాటులో ఉండేవిధంగా 28 ఏళ్ల అనుభవంతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లందుల మమత ప్రభాకర్, బీజేపీ నాయకులు, భాస్కర్, హరీష్ రెడ్డి, రాజేందర్, హరీష్, నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజం కోసం అడుగు వేద్దాం



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

నవతెలంగాణ-సిరికొండ

ఆరోగ్య సమాజం కోసం అడుగు వేద్దామని, ఆరోగ్యం అన్నది ప్రజల ప్రాథమిక హక్కు అని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్. రవీంద్రనాథ్ సూరి అన్నారు. మండలంలోని రావుట్ల గ్రామంలో గ్రేస్ పౌండేషన్ సౌజన్యంతో ఏఐపీకేఎంఎస్, పీఓడబ్ల్యూ, ఏఐపీకేఎస్, ఐఎఫ్‌టీయూ, పీవైఎల్ ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్ రోగ నిరోధక మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామీణ పేదలు అనేక ఆరోగ్య రుగ్మతలతో సతమతం అవుతున్నారని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. క్యాన్సర్ అనేది గ్రామీణ ప్రజల పట్ల ముఖ్యంగా శ్రామిక మహిళకు శాపంగా మారిందని అన్నారు. సమాజ శ్రేయస్సుకోసం ఉచిత హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, ఏఐపీకేఎస్, ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ, పీవైఎల్ జిల్లా, డివిజన్ నాయకులు దామోదర్, లింబాద్రి, రమేష్, కిశోర్, ఎండీ. అనిస్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లు తనిఖీ

• ఆర్‌డిఓ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలో బుధవారం బాన్సువాడ ఆర్‌డిఓ రమేష్, ఎం.రాతోడ్ పోలింగ్ బూతుల కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో చేసే పని విధానంను బీఎల్‌ఓలకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఓటరు లిస్టును పరిశీలించారు. ప్రతి ఒకరూ ఓటు హక్కు పొందెల అవగాహనా చేయాలనీ బిఎల్‌ఓలకు తెలిపారు. ఆయనతో పాటు మండల తహసీల్దార్ శాంత తదితరులు ఉన్నారు.


తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ

ఆలయానికి భారీ విరాళాలు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి దేవస్థానము నూతన ఆలయ భూదానం నిమిత్తం భారీగా భక్తులు విరాళాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తేజస్వామి బుధవారము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ డివిజన్ కేంద్రానికి చెందిన పాలకుర్తి దత్తు రూ.10వేల 516 విరాళాలు అందజేయగా మోహన్ సెట్ రూ.5వేలు, బాలాజీ రూ.2500, అనిత సుధాకర్‌గౌడ్ రూ.10 వేల116, అర్థం శేఖర్ గుప్తారూ.5వేలు, వంశీకృష్ణ రూ.5వేలు, నిత్యకృతి రూ.5వేలను విరాళంగా అందజేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న భక్తులు

బీఎస్పీ పార్టీలో అంతర్మధనం

• ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ వీడడంపై జీర్ణించుకోలేకపోతున్న కార్యకర్తలు
• పార్టీ బలోపేతానికి కలసికట్టుగా ఉండాలంటున్న జిల్లా నాయకులు
• బీఎస్పీకి రాజీనామా చేసే యోచనలో పలువురు కార్యకర్తలు

నవతెలంగాణ-బోధన్

జాతీయ పార్టీగా పేరున్న బహుజన్ సమాజ్ పార్టీ నేడు జిల్లాలో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. గత రెండున్నర సంవత్సరాల క్రితం బిఎస్పి పార్టీలో చేరిన ప్రముఖ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీఎస్పీ బలోపేతం దిశగా అడుగులు వేసింది. ఆయన రాకతో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల్లో, నాయకులలో ఉత్సాహం నింపింది. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ ఎదుగుదల ఊపందుకుంది. అదే క్రమంలో గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ అన్ని స్థానాలు పోటీ చేసి గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఏ స్థానంలో కూడా పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. అప్పటి నుంచి పార్టీ సమావేశాలు నిర్వహించిన కార్యకర్తలలో, నాయకులలో అనుకున్నంతగా చైతన్యం రాలేదు. దాంతో అప్పటి నుంచి పార్టీలో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నామమాత్రంగా కొనసాగుతూ వచ్చారు. చట్టసభల్లో స్థానం సాధించాలనే లక్ష్యంతో ప్రవీణ్ కుమార్ ముందు చూపుతో ఉన్నారు.

దాంతో ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైనా పార్లమెంట్‌కు వెళ్లాలనే లక్ష్యంతో ఆయన ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో బీఎస్పీ పార్టీ బిఆర్‌ఎస్‌తో పొత్తు చేసుకోవాలని, అలాగే పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేయాలని ఆయన సిద్ధమై మాజీ సీఎం కేసీఆర్‌తో పొత్తుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కేసీఆర్ ఆయనతో చర్చించి రెండు సీట్లను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అందులో బీఎస్పీ పార్టీ అధిష్టానం అదిలాబాద్, నాగర్ కర్నూల్ స్థానాలను కోరగా



కేసీఆర్ మాత్రం హైదరాబాద్ నాగర్ కర్నూల్ స్థానాలలో బీఎస్పీ పోటీ చేయడానికి అంగీకరించారు. ఇది నచ్చని బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి పొత్తు రద్దు చేసుకోవాలని ప్రవీణ్ కుమార్‌కు సూచించినట్లు సమాచారం. కానీ పొత్తు రద్దు చేసుకోవడం ఇష్టం లేని ఆర్‌ఎస్పీ, బీఎస్పీ పార్టీతో తెగ తెంపులు చేసుకొని బీఆర్‌ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో చేతులు కలిపి పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరకముందే బీఎస్పీ పార్టీ నాయకులు ఆయనతో పలుమార్లు చర్చలు సైతం తెలిపినట్లు సమాచారం. అయినా కూడా ఆయన బీఆర్‌ఎస్ నుంచి నాగర్ కర్నూల్ స్థానంలో పోటీకి సిద్ధమయ్యారు. దీంతో కలత చెందిన జిల్లాలోని బీఎస్పీ కార్యకర్తలు నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

జిల్లాలో బీఎస్పీ బలోపేతమయ్యేనా..

బహుజన్ సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లాలో నామమాత్రంగా ఉన్న పార్టీ సిద్ధాంతాల మేరకు కొంతమంది కార్యకర్తలు నాయకులు మాత్రమే పార్టీలో కొనసాగుతున్నారు. సమావేశాలు నిర్వహించినపుడు మేము అంబేద్కర్ వాదులం, పార్టీ సిద్ధాంతాలు పాటించే వాళ్ళం అంటూ చెబుతున్న బీఎస్పీ పార్టీలో మాత్రం నామమత్రంగా కొనసాగే వాళ్లే ఉన్నారు. దాంతో పార్టీ జిల్లాలో పూర్తిస్థాయిలో పట్టు సాధించలేకపోయింది. జిల్లా ఇన్‌చార్జి గైని గంగాధర్, జిల్లా అధ్యక్షులు సింగర్ పాండు, మరో ఇద్దరు, ముగ్గురు నాయకుల కృషి వలన పలు ప్రాంతాలలో కార్యకర్తలు పార్టీలో కొనసాగుతున్నారు. గత శాసనసభ ఎన్నికలలో అభ్యర్థుల విజయం కోసం ఎంతో శ్రమించిన అనుకున్నంత ఫలితాలు సాధించలేకపోయారు. దాంతో కార్యకర్తలకు ఓవైపు నిరాశ, ఓవైపు నాయకుల భరోసా లేకపోవడంతో పార్టీ నామమాత్రంగా మిగిలిందనే ఆరోపణలు వచ్చినాయి.

దాంతో బీఎస్పీ పార్టీ జిల్లాలో బలోపేతం అవుతుందా? లేదా అనే సందేహాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ పార్టీని వదిలిపెట్టడంతో కార్యకర్తల్లో నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. దాంతో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీని వీడబోమని పార్టీలని కొనసాగుతామని కార్యకర్తలు, నాయకులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. కానీ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అంటే తమకు గౌరవమేనని ఆయనను విమర్శించడం మంచిది కాదని పలువురు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

బిఎస్పీకి రాజీనామా యోచనలో కార్యకర్తలు..


మాట్లాడుతున్న బిఎస్పీ నాయకులు

రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణలో భాగంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీకి రాజీనామా చేయడంతో జిల్లాలో దాని ప్రభావం పడినట్లు అయింది. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ శ్రేయోభిలాషులు, అభిమానులు ఆయన రాజీనామాను జీర్ణించుకోలేకపోతున్నారు. మరికొందరు ఆయనకు నమ్ముకుని వచ్చామని, ఆయన రాజీనామా చేయడంతో తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. దాంతో జిల్లాలో పలు మండలాల్లోని బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు బీఎస్పీ పార్టీకి రాజీనామాలు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునే పరిస్థితుల్లో ఆలోచిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో బీఎస్పీలో బలమైన నాయకులు లేకపోవడం, ఎన్నికలలో ఓటు శాతం పెరగకపోవడం, కనీసం పార్టీ అభిమానులు, పార్టీ సిద్ధాంతాలు తెలిసిన వారు కూడా ఓట్లు వేయకపోవడంతో కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నారు. దాంతో ప్రతి మండలంలో బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు రాజీనామాలు చేసి ఇతర పార్టీలలో చేరనున్నట్లు సమాచారం. పార్టీ కార్యకర్తలు రాజీనామాలు చేసి వెళ్ళిపోతే జిల్లాలో పార్టీకి ఆదరణ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ఏదేమైనా జాతీయ పార్టీగా ఉన్న బహుజన సమాజ్ పార్టీ జిల్లాలో అనుకున్నంతగా పుంజుకోకపోవడం పార్టీ అభిమానులకు తీరని నిరాశ కలిగిస్తుంది.

బాలింతలు, గర్భిణిలకు ఆకుకూరలే మేలు


పోషణ పక్వాడలో పాల్గొన్న గర్భిణిలు, బాలింతలు

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మోస్రా మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ మండల సూపర్‌వైజర్ మమత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణిలు, బాలింతలు ముఖ్యంగా ఆకుకూరలు చిరుదాన్యాలను రోజువారిగా ఆహారం తీసుకోవాలని సూచించారు. వీటి ద్వారా బాలింతలు గర్భిణిస్త్రీలు మంచి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీలో అందించే ఆహారంతో పోషకమైన ఆహారం, ఆరోగ్యం దొరుకుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా శివకుమార్


నియమక పత్రాన్ని అందుకుంటున్న శివకుమార్

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా శివకుమార్ నియమితులైనట్లు ఆయన బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర యువజన నాయకులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణానికి చెందిన శివకుమార్‌ను బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా శివకుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్, సంజీవ్ మాదిరాజు నియామక పత్రం అందించారు. ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్, రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. తనను రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయాలి

• బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి గంగారం, సీనియర్ నాయకులు పండరి మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలోని ముందస్తుగా వరి పంటలు కోతకు వస్తాయని ఇప్పటికే చాల మంది రైతులు కోతలు కోసి ధాన్యంను తక్కువ ధరకు దళారులకు అమ్ముకోక తప్పటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు వాతావరణంలోని మార్పుతో రైతు దిగులు చెందుతున్నారని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలన్నారు. రైతు కష్టం దళారులకు లాభం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వంకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తేదీలు పెట్టి కాలం వేలాదిస్తున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు తగదని, రైతుల శ్రేయస్ కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గిరి, ప్రచార కార్యదర్శి సరిచందు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి బ్రిడ్జి వద్ద తెలియని సుమారు 40 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రెంజల్ ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. మృతుడి చేతి పై ఎస్‌పి అమ్మ నాన్న అని పచ్చబొట్టు రాసి ఉందన్నారు. కుడి చేయి మణికట్టు వద్ద ఆకుపచ్చ దారం కట్టబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మృతునికి నల్లని నైట్ ప్యాంటు, నీలి రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ వ్యక్తిని గుర్తుపట్టిన వారు 8712659874 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

స్వయంపాలన దినోత్సవం


స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మోషన్ పూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రులతో పాటు గ్రామానికి, పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో సిఆర్‌పి మహమ్మద్, అనిల్, వివి టీచర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పౌష్టికాహారం

• సీడీపీవో జానకి

నవతెలంగాణ-బోధన్

అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒకరూ సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సిడిపిఓ జానకి అన్నారు. బుధవారం మండలంలోని సంగెం గ్రామంలో నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీ, బాలింత స్త్రీలు తప్పనిసరిగా అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య లక్ష్మి, బాలిక విద్యపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సౌజన్య, గంగవేణి, గోపి లక్ష్మి, రాధిక, ఆసియా బేగం, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

నాగిరెడ్డిపేట్: మండలంలోని చీనురు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సిడిపిఓ సరిత మాట్లాడుతూ.. గర్భిణుల ఆరోగ్యం, చిన్నపిల్లల ఆహార పద్ధతులపై వివరించారు. గర్భిణీలలో, బాలింతలలో రక్తహీనతను తగ్గించుటకు చిరుధాన్యాలు దోహదం చేస్తాయని కావున రోజు వారి ఆహారంలో చిరుధాన్యాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి గర్భిణి ఏఎంసీ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు స్వరూప, ఈశ్వరిబాయ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేట్‌లో.. పౌష్టికాహారంపై అవగాహన


సగటు మనిషికి బాసటగా నిలిచేది కవిత్వం

• నేడు ప్రపంచ కవిత్వ దినోత్సవం
• చీకటి బతుకుల్లో వెలుగు నింపేది కవిత్వం
• కలలను సాకారం చేయగలిగేదే కవిత్వం

నవతెలంగాణ-కామారెడ్డి

సమాజంలో పెను మార్పులు తీసుకువస్తూ కలంతో ఉద్యమంలా దూసుకుపోతూ అంధకారాన్ని తొలగించి చీకటి బతుకుల్లో వెలుగులను నింపేది కవిత్వం. కవిత్వం అనగానే కదిలేది.. కదిలించేది .. మునుముందుకు నడిపించేది..నిద్ర వదిలించేది అని శ్రీశ్రీ చెప్పిన వాక్యాలు గుర్తుకు వస్తాయి. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి నవ సమాజం కోసం కవుల కలాలు కవిత్వమై సాగుతాయి. సమాజంలోని అకత్యాలు చూసినప్పుడు చలించిన మనసు వేదన అవుతుంది ఆ వేదన లోంచి కవిత్వం పుడుతుంది. ఎలాంటి పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నామో అన్ని విషయాలపై సమగ్రంగా కలంతో కవిత్వ రూపంలో రాసి ప్రజల ముందు కవులు ఉంచుతారు. తన గురించి తన పరిస్థితుల గురించి ఆలోచింపజేస్తాయి కవిత్వాలు. నేడు కవిత్వ దినోత్సవం పురస్కరించు కొని నవతెలంగాణ ప్రత్యేక స్టోరీ.

సగటు మనిషికి బాసటగా కవిత్వం నిలుస్తుంది. ఓదార్పు కావాలన్నా, లాలన కావాలన్నా, పోరాటపటిమ అలవర్చుకోవాలన్న కవిత్వాలు ఎంతో ఉపయోగపడతాయి. కొత్త ఆలోచనలకు కొత్త దిశా నిర్దేశాలకు మార్గదర్శకంగా కవిత్వాలు నిలుస్తాయి. సమాజం బాగుపడాలన్నా, చీకటి నుంచి విముక్తి కావాలన్నా, కవులు రచించిన కవిత్వాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కవి నిజాయితీగా ఉండి ప్రజల బాధలకు తన రచనల ద్వారా పరిష్కార మార్గం చూపుతాడు. కవిత్వానికి సామాజిక ప్రయోజనం ఉండాలి. కవి నిత్య చైతన్య శీలి అయి, తాను మేల్కొంటూ ఇతరులను మేలుకొల్ప గలగాలి. సామాజిక రుగ్మతలు తొలగించే క్రమంలో కవుల రచనలు ఉన్నట్లయితే, సమాజానికి ఎంతో ఉపయోగం కలుగుతుంది. కవిత్వం సమాజహితం నాటి నుంచి నేటి వరకు ఎంతోమంది కవులు ఎన్నో రచనలు చేసి సమాజాన్ని మేల్కొలుపుతున్నారు. చైతన్యం నింపుతున్నారు. ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ కవిత దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించు కుంటారు. 1999లో యునెస్కో వారిచే నిర్ణయించబడిన ప్రపంచ కవితా దినోత్సవం రోజున కవిత్వాన్ని సమాజానికి మరింత చేరువ చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. 1999వ సంవత్సరములో ప్యారిస్ లో యునెస్కో 30వ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ కవిత్వ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా కవిత్వాన్ని చదవడం, రాయడం, ప్రచురించడం, బోధించడం వంటి అంశాలలో ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రతి సంవత్సరము ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఇది కవులను గౌరవించడం, కవిత్వ పఠణాల మౌఖిక సాంప్రదాయాలను పునరుద్ధరించడం, కవిత్వం చదవడం, రాయడం బోధించడం, లాంటి మంచి విషయాలకు ప్రోత్సాహకారిగా నిలిచే సందర్భం. కవిత్వంతో ప్రజలు ఖండాలు దాటి ఒకరినొకరు దగ్గరవుతారు, కవిత్వం భావాల అలజడి, దశ్యాల విస్తతి, పదాలకేతనం, వాక్యాల నత్యతాండవం, పాఠకుడికి మనో నిబ్బరం, సగటు మనిషికి ఆశల తోరణం, భావ ప్రేరణ ద్రవింపబడిన మనస్సు ఘోష ,కవిత్వానికి ఎన్ని నిర్వచనాలు చెప్పుకున్నా, భావోద్వేగాన్ని ఆయా అంశాల మీదుగా వ్యక్తం చేయడమే నూతనత్వంతో కవిత ప్రారంభించడం, దాన్ని విస్తత పరిచి , పాఠకుడిని కవితాంశంలోకి విహరింపజేయడం ,రసానుభూతిని అందిస్తూ ,అతని బుర్రలో కొన్ని విలువలని ప్రతిష్ఠించి హాయిగా క్షేమంగా కిందకు దించడం. అప్పుడే పాఠకుడు ఒక సంతప్తికి లోనై చెప్పిన అంశాల మీద, చెప్పని అంశాల మీద కూడా, ఆలోచించగలు గుతాడు. కవిత్వం రాస్తూ కవిత్వంతో సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంచే విధంగా రచనలను చేస్తూ ఆలోచింప చేస్తున్న కవులు ఎంతోమంది తమ కలాలతో సమాజాన్ని చైతన్యం చేయడానికి నాటి నుంచి నేటి వరకు ప్రయత్నించారు కవిత్వం సజనాత్మక ప్రక్రియ హదయ స్పర్శ. ఆలోచనలను రేకెత్తించే ఒక మార్గం. సమస్యలకు సమాధానం తెలిపే ఒక ధైర్యం, అలాంటి ధైర్య రసాలను తమ కలాల ద్వారా అక్షరాల సిరాలతో సమాజానికి అంకితమైన కవులు రచయితలకు ప్రపంచ కవిత్వ దినోత్సవ శు భాకాంక్షలు.


గఫూర్ శిక్షక్ కవి రచయిత
జిల్లా అధ్యక్షులు. తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా

హెూటల్ ప్రారంభించిన షబ్బీర్ అలీ



ఏ వన్ ప్లాజా హోటల్‌ను ప్రారంభిస్తున్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని టేక్రియాల్ వద్ద ఏ వన్ ప్లాజా హెూటల్‌ను షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సిరాజుద్దీన్ ఏ వన్ ప్లాజా హెూటల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, కామారెడ్డి చుట్టుపక్కల, నిజామాబాద్ ప్రాంతంలోని ప్రజలందరూ అదృష్టవంతులని, వాళ్ళందరికీ రుచికరమైన టువంటి భోజనాలను ఏర్పాటు చేయడం వలన ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్‌రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఐరేని సందీప్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, భిక్కనూర్ మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

• శిబిరాలను పరిశీలించిన ఏడి అశోక్


టీకా వేస్తున్న అధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేసినట్లు ఏడి అశోక్ తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పశువులకు టీకాలు వేస్తున్నట్టు తెలిపారు. కందకుర్తి గ్రామంలో సుమారు 300 పశువులకు టీకాలను వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విట్టల్, వెటర్నరీ అసిస్టెంట్లు శశిరేఖ, భీమ్రావు, పవన్, గోపాల్ మిత్ర యశ్వంత్, భాస్కర్‌గౌడ్, సిబ్బంది లక్ష్మణ్, నవీన్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

నవతెలంగాణ-వర్ని

మండలంలోని ఎస్‌ఎన్ పురం గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రటరీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంటి పనులు వసూళ్ల కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి యజమాని తన ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడుపాడాలని సెక్రటరీ సాయిలు కోరారు. పన్ను కట్టిన ఇంటి యజమాని తప్పకుండా రసీదు తీసుకోవాలని తెలిపారు. ఆయనతో పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

జీవితంపై విరక్తితో ఆత్మహత్య

- గోదావరిలో దూకిన యువకుడు



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంబం గ్రామానికి చెందిన యువకులు జీవితంపై విరక్తిలో గోదావరి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ఈ. సాయన్న వివరాల ప్రకారం.. బి. పోశెట్టి(39) వారం రోజుల కిందట డ్వాక్రా గ్రూపు రుణాలను చెల్లించడానికి డబ్బుల విషయంలో భార్యాభర్తలకు గొడవ జరిగింది. భార్య కోపంతో పుట్టింటికి వెళ్ళిపోగా ఆయన డబ్బులు ఎలా కట్టాలో అర్థం కాలేదు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక జీవితంపై విరక్తితో బ్రిడ్జి పైనుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నర్సరీకి నీటిని అందించండి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నర్సరీకి నీటిని అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు. బడా భీంగల్, రుప్ల తండా, మూడు గుడిసెల తండా.. గ్రామాలను బుధవారం ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్యం నీటి సమస్యలపై సమీక్షించారు. అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జి నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న అధికారి

జూట్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

32 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీమాన్ కొట్టూరు అశోక్ (శ్రీమాన్ ఫౌండేషన్) తరపున ప్రతి బుధవారం పట్టణంలోని అంగడి బజార్లో ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరికి జ్యూట్ బ్యాగులు పంపిణీ చేయడం జరుగుతుందని కొట్టూరు అశోక్ తెలిపారు దీనివల్ల ప్రజలకు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోనూ జ్యూట్ బ్యాగుల పంపిణీ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్‌లోకి ప్రజలను తీసుకురావొద్దు

- ఫొటో గ్రాఫర్లకు పోలీసుల సూచన

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ సరిహద్దు జిల్లాల ఫొటో గ్రాఫర్లకు ముప్కాల్ పోలీస్ శాఖ సిబ్బంది పలు సూచనలు జారీ చేశారు. ఫొటో షూట్ నిమిత్తం నిషేధిత ప్రాంతమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్సారెస్పీ డ్యాం బ్యాక్ వాటర్‌లోకి ప్రజలను తీసుకువస్తున్నారని తెలిపారు. దీనివల్ల నీటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఫొటో గ్రాఫర్లు ఈ ప్రదేశంలోనికి ఎవరిని తీసుకురావద్దని సూచించారు. పోలీస్ వారి అనుమతి లేకుండా ఎవరైనా నిషేధిత ప్రాంతమైన ఎస్సారెస్పీ డ్యాం బ్యాక్ వాటర్ లోనికి దిగినచో చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బుధవారం ఒక ప్రకటనలో ముప్కాల్ ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు..

నిబంధనలు పాటించని స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న సెయింట్ థెరిస్సా, లండన్, ఎడిఫై, బ్రైట్ ఫౌండేషన్, కేంబ్రిడ్జ్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో మండల విద్యా శాఖ అధికారి రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రవీందర్, దేవిక మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో అక్షర స్కూల్సు పేరుతో అడ్మిషన్లు తీసుకుంటూ సెయింట్ థెరీసా పేరు మీద బోనఫైడ్స్ ఇస్తున్నారని, ఎటువంటి అనుమతి లేకుండా లండన్ ప్లే స్కూల్ ను నడుపుతున్నారని తెలిపారు. ఓ పాత ఫంక్షన్ హాల్లో ఎడిఫై స్కూల్ నడుపుతున్నారని, కనీస సౌకర్యాలు లేని కేంబ్రిడ్జి, బ్రైట్ ఫౌండేషన్ స్కూల్స్ 2024-25 అడ్మిషన్స్ చేపడుతున్నారని అన్నారు. నిజామాబాద్ నగరంలో మరికొన్ని కార్పొరేట్ స్కూల్స్ ముందస్తుగానే అడ్మిషన్లు ప్రారంభించాయని, వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నగరంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలకు బ్రయిట్ ఆటిజం అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌లో థెరపీ క్లాసులు నిర్వహిస్తున్నారని దానిని వెంటనే సీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో శివ సాయి, ఆకాష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ లాగ్ సీట్ల అప్లికేషన్‌కు చేవరి తేదీ 23

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం అప్లికేషన్ గడువు ఈ నెల 23 తో ముగియనున్నదని నిజామాబాద్ జిల్లా సమన్వయకర్త బి.సంగీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అప్లై చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఈ నెల 21న ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సొసైటీ వెబ్సైట్ tswreis.ac.in ను సంప్రందిచాలని తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి బుధవారం పాలాభిషేకాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ పాలభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి గాను కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, కార్పొరేషన్ ద్వారా సంఘం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యవర్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్



మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

నవతెలంగాణ-మాక్లూర్

కస్తూర్బా గాంధీ పాఠశాలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జిల్లా కస్తూర్బా పాఠశాల అకౌంటెంట్ల సమావేశం బుదవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్, సెక్టోరియల్ అధికారి (జిఇసిఓ) వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు ఏవిధంగా సిద్ధం చేస్తున్నారని, విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా, ఎడల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలోని రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, బిల్లుల విషయంలోను మెలుకువల గురించి అకౌంటెంట్లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారులు, మాక్లూర్ ప్రత్యేక అధికారిని ప్రగతి పాల్గొన్నారు.

కామర్స్‌కు ఉజ్వలమైన భవిష్యత్తు

- యూనివర్సిటీలో కామర్స్ విద్యార్థులకు ప్రేరణ
- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ కామర్స్ అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగం, యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ స్థాయి కామర్స్ విద్యార్థుల ప్రతిభా పాఠవాలు, సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రేరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కామర్స్‌కు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ప్రపంచంలో వ్యాపార రంగంలో ముందున్న దేశమే ఆర్థికంగా అగ్రగామిగా ఉందన్నారు. వ్యాపార రంగంలో వచ్చే శాస్త్ర సాంకేతికత ఆర్థిక రంగాన్ని బలంగా ముందుకు తీసుకుపోతుందని పేర్కొన్నారు. అందుకు వాణిజ్య శాస్త్రాన్ని అభివృద్ధి పరచాల్సిన బాధ్యత విద్యావేత్తలతో పాటు, శాసనకర్తల మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య ప్రసంగిస్తూ కామర్స్ విద్యార్థులు మార్కెట్లో వస్తున్న ఆధునిక మార్పులను అధ్యయనం చేయాలన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి మాట్లాడుతూ.. కామర్స్ ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలు విరివిగా పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన 400 మంది విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాసం, జస్ట్ ఎ మినిట్, ఫేస్ పెయింటింగ్, రంగోలి, కామర్స్ క్విజ్, బిజినెస్ స్కిల్స్ లలో జరిగిన పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో న్యాయమూర్తులుగా డా. సిహెచ్ ఆంజనేయులు, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ సంపత్ కుమార్, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ వాణి తదితరులు పాల్గొని ఒక్కొక్క విభాగం నుండి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందించారు. బహుమతి పొందిన విద్యార్థులు ఏప్రిల్ 23న ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ప్రేరణ కార్యక్రమంలో పాల్గొంటారని ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ రాంబాబు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్గనైజ్ మెంబర్లు డాక్టర్ గంగాధర్, డాక్టర్ శ్వేత, రాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

దళారులు దోచుకుంటున్నారు

- ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మధ్య దళారులు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా దోచుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్య సేకరణ కోసం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మండవ వెంకటేశ్వరరావు బుధవారం పౌరసరఫరాలశాఖ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ మేరకు పత్రికలకు లేఖను విడుదల చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ రబీ వరిపంట కోతలు ప్రారంభమయ్యాయన్నారు. వాతావరణం మారి కొన్ని ప్రాంతాల్లో అకాలవర్షాలు వడగళ్ళు పడి తీవ్రంగా పంటనష్టం జరుగుతోందన్నారు. వాతవరణం, పరిస్థితులు ఆసరాగా చేసుకుని మిల్లర్లు, మధ్య దళారులు కొనుగోలు దారులు నిన్న, మొన్నటి వరకు 2400 రెండు వేల నాలుగు వందల దాకా వరిని కొనుగోలు చేశారని, ఇప్పుడు 1900 కొనుగోలు చేస్తున్నారని వివరించారు. రైతులు ధాన్యం నిల్వ ఉంచుకోలేక మద్దతు ధర రాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర లభించే విధంగా చూసి ఆదుకోవాలని విన్నవించారు.

నవదంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ముప్కాల్

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో బుధవారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సైతం వివాహానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వెంట మెండోరా, బాల్కొండ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీలు సామ పద్మ-వెంకట్ రెడ్డి, లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, లావణ్య-వెంకటేష్, వైస్ ఎంపీపీలు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల గణన చేయకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర

- కులగణతోనే వర్గీకరణ సాధ్యం
- డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కులగణతోనే ఎస్సీ వర్గీకరణ, అన్ని కులాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల పార్లమెంట్ నియోజకవర్గ సదస్సులో భాగంగా బుధవారం డిచ్ పల్లి మండలం లోని ధర్మారం బి గ్రామంలో బరికుంట శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో డాక్టర్ పిడమర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేయకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కులాలలో సుదీర్ఘంగా ఉన్న సమస్యలు అలాగే ఉండి పోయాయని, కేవలం కుల గణన చేస్తేనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవు తుందని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలు అల్లర్లకు, మతవిద్వేషాలకు తావునీయకుండా బిజెపి పార్టీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తీరాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం మాదిగలకు మాయమాటలు చెప్పి మాదిగల ఓట్ల ద్వారానే ఉత్తర తెలంగాణలో బిజెపి పార్టీ అసెంబ్లీ స్థానాలు గెలుచుకుందని మాదగలకు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీని నెరవేర్చకుండా కమిటీలతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ క్రైస్తవ వ్యతిరేక పార్టీ కేవలం బిజెపి పార్టీనే అని అన్నారు. వర్గీకరణ చేసిన తర్వాతనే బిజెపి వాళ్లు మాదిగ పల్లెలో అడుగుపెట్టి ఓట్లు అడగాలన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేయడానికి చూస్తే మాదిగలు మోస పోవడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. 12 శాతం జనాభా కలిగిన మాదిగలకు అన్ని రంగాల్లో సమాన వాట కల్పించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్. మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా నాయకులు తెడ్డు గంగారం మాదిగ, ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్, జేఏసీ నాయకుడు సోమనాదం, మాజీ సర్పంచ్ యాదయ్య, నాగేందర్, పిల్లి విజయ్ కుమార్, జనార్ధన్, ప్రశాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పిడమర్తి రవి

భయం లేకుండా పరీక్ష రాయాలి

- ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి



మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి

నవతెలంగాణ-బాల్కొండ

విద్యార్థులు పరీక్ష సమయంలో భయంలేకుండా పరీక్ష రాయాలని ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి.. పరీక్షా అంటే భయం లేకుండా ఒత్తిడికి గురికాకుండా చదవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు విద్యార్థులు చేయవలసిన ప్రణాళికలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు కృషి చేయాలని ఆదేశించారు. మోడల్ స్కూల్ నోడల్ అధికారి నవీన్, ప్రిన్సిపాల్ శంకర్, సీనియర్ ఉపాధ్యాయిని ఉజ్వల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే చెప్పండి.. తీరుస్తా

- ఆర్మూర్ కాంగ్రెస్ ఇంఛార్జి పి.వినయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే నాదృష్టికి తీసుకురండి తీరుస్తానని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో గల మున్నూరు కాపు సంఘ భవనం వద్ద రేకుల షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ రేకుల షెడ్డును వాచ్ మెన్, ఇతర అవసరాలకు ఉపయోగపడేలా సుమారు రూ. 4లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన గ్రామస్తులు డేగ పోశెట్టిని అభినందించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని తన దృష్టికి తీసుకొస్తే తీరుస్తానని తెలిపారు. స్కూల్లో మరుగు దొడ్డి, సీసీ రోడ్డు, డ్రైనేజీ లాంటి సమస్యలు తెలపాలని అన్నారు. ఎవరికైనా సిఎం రిలీఫ్ ఫండ్ కావాలంటే తనను సంప్రదించాలని, బాధితులకు అండగా ఉంటానని అన్నారు. స్థానిక ఆసుపత్రులలో బిల్లులు ఎక్కువగా వేస్తే తెలపాలని తక్కువ చేయిస్తానని చెప్పారు. ముందుగా కల్లేడ గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యకులు రవి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు, ఎంపిటిసి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ బుర్రోల్ల అశోక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొట్టల లింగరావు, జిల్లా నాయకులు డేగ పోశెట్టి, మాజీ ఎంపిటిసి సతీష్, మాజీ సర్పంచులు రాజేందర్, చిన్నయ్య, రాథోడ్ జైల్ సింగ్, స్వామి, బెగారి రాజు, మున్నూరు కాపు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

గర్భిణులు, బాలింతలపట్ల శ్రద్ధ వహించాలి

- జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రసూల్ బి

నవతెలంగాణ-డిచ్‌పల్లి/కమ్మర్‌పల్లి/ఆర్మూర్

గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రసూల్ బి అన్నారు. బుధవారం మండలంలోని యానంపల్లి గ్రామంలోని రైతు వేదికలో మండల స్థాయి పోషణ పక్వడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రసూల్ బి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రీస్కూల్ నిర్వహణ, బాలింతలు ఆరోగ్యలక్ష్మి భోజనానికి తప్పకుండా హాజరు కావాలని సూచించారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఒ స్వర్ణలత, సూపరవైజర్లు సరిత, సునీత, శోభ, రాధాలక్ష్మి, వరలక్ష్మి, శ్రీ ప్రియ, బుజ్జి, భాగ్య లక్ష్మి, పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ రాంబాబు, రంజిత్, యనంపల్లి సెక్రటరీ కిరణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్‌లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గ్రామంలో శ్రీ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించి గ్రామంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు సరస్వతి మాట్లాడుతూ.. గర్భిణీలు పోషకాలు అందేలా ఏఏ ఆహారం తీసుకోవాలో వివరించారు. గర్భిణులుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణుల అత్తలకు, భర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా గర్భిణులకు కావలసిన పౌష్టికాహారం అందుతుందన్నారు. అనంతరం సురేష్ నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్‌లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంజలి దేవి, సరిత, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీల అత్తలు, భర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి-5, మామిడిపల్లి-4 కేంద్రాల్లో బుధవారం పోషణ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు, ప్రీ-స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం 3-6సంవత్సరాల పిల్లలకు అందిస్తున్న ప్రీస్కూల్ విద్యగురించి తెలిపారు. వీరికి ప్రీ స్కూల్‌కు సంబంధించిన పుస్తకాల గురించి తల్లులకు అవగాహన కల్పించి, వారికి అభివృద్ధి కార్డులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు సంగీత, రజిని, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణ అభియాన్, సీమంతాలు, అక్షరాభ్యాసాలు, పోషణ మాసం, తదితర కార్యక్రమాలను చేపట్టిన కార్యక్రమానికి మద్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునంద, డోంగ్లి మండల తహసీల్దార్ రేణుక చౌహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ తహసీల్దార్ చిన్నారులకు అక్షర అభ్యాసాలను జరిపించారు. గర్భిణీలకు సీమంతాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణీలకు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ మండల తహసీల్దార్, ఆరోగ్యశాఖ ఆర్బికేఎస్ నాగర్జున, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేఆర్ కంపెనీ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోలు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్



రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో కెఆర్ కంపెనీ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీటీసీ అసాద్ బేగ్, గంగా సింగ్‌లు కమిషన్‌పై కెఆర్ కంపెనీకి పోగాకును సరఫరా చేస్తున్నారు. ఏ గ్రేడ్, బి గ్రేడ్, సీ గ్రేడ్లను కంపెనీ యాజమాన్యం పరిశీలించి కొనుగోలు చేస్తున్నారు. గ్రేడ్లను బట్టి ఇతర కంపెనీలు ఏ ధరను నిర్ణయిస్తారో అదే ధరతో రైతులకు అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు అండగ ఉంటుంది



విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



ముస్లింసోదరులకు పండ్లను తినిపిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మైనార్టీలకు అండగా ఉంటుందని, ఇఫ్తార్ విందులో మొట్టమొదటి సారిగా పాల్గొనడం కొత్త అనుభూతిని ఇస్తుందని నిజామాబాద్ రూరల్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి మోహమ్మదీయ మజీద్‌లో ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై మాట్లాడారు. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్ లు కల్పించిందని, రేవంత్ రెడ్డి హయాంలో ముస్లింలకు పెద్ద పీట వేస్తారని అన్నారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉన్న అభివృద్ధి విషయం అయినా తన దష్టికి తీసుకుని వచ్చిన వెంటనే నిధుల మంజూరుకు ప్రత్యేక కషి చేస్తానని తెలిపారు. గతంలో ఉన్న ప్రభుత్వం ముస్లింలకు పట్టించుకోలేదని అన్నారు. ముస్లింసోదరులకు ఫ్రూట్స్‌ను తినిపించి ఉపవాసం విడిపించారు. హాఫిజ్ అమీర్ వాలి ప్రత్యేక దవ చేశారు. ముస్లిం సోదరులతో కలిసి భోజనం చేశారు. ఇమ్మడి గోపి ముదిరాజ్ కు ముస్లిం సోదరులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు స్మషన వాటిక, ఇతర అభివద్ధికోసం నిధులను మంజూరు చేయాలని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత్కురి నవీన్ గౌడ్, మునిపల్లి సహకార సొసైటీ చైర్మన్ సాయి రెడ్డి, గంగారెడ్డి, శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఆశిష్,మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, మాస్ జిద్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ ఖురేషి, ఖజామియ్య, ఉపాధ్యక్షులు అబ్దుల్ గఫర్, తాహెర్ అలీ, మోహమ్మద్ అబ్దుల్ అజీజ్, హబిబ్, జమీల్ పాషా, హాఫిజ్ అమీర్ వాలి, మహబూబ్ పటేల్, మోహ్సిన్,అబ్దుల్ గఫర్ టెంట్, ప్రవీణ్ గౌడ్, సంయజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ ప్రణీత తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ పి. నారాయణ గౌడ్ తెలిపారు. మైనార్టీలకు 5,6,7,8వ తరగతులల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు దోహదపడతాయని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్య, ఉచిత భోజనం, వసతితో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో mreis telangana.cgg.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే కామారెడ్డి పట్టణంలోని పాత కలెక్టరేట్‌లో తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు కోరుతున్నట్లు బోధన్ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 6,7,8,9 తరగతిలో గల ఖాళీల భర్తీకి అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని అలుగనూరు(సీఓఈ), రంగారెడ్డి జిల్లాలోని గౌలిదొడ్డి(బాలికల) పాఠశాలలో ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో, పరిగి గురుకుల పాఠశాలలో 9వ తరగతిలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని, మార్చి 23న అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

అభివృద్ధిలో ఎంపిటిసిలను భాగస్వామ్యులను చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు, అధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి

అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని ఎంపిటిసిలు మండల, డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులతో పాటు, ఎంపీపీ మాట్లాడుతూ.. పలు శాఖల అధికారులు గైహాజరవడంపై, పలు శాఖల నివేదికలు సమావేశంలో అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవి శాఖపై రివ్యూ ఉంటుందని ఎంపీపీ అన్నారు. గిద్ద ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయానికి డిసెంబర్ 5వ తేదీన ప్రొజెటింగ్ కాపీలు ఇస్తామని చెప్పి సంతకాలు సేకరించి, సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు, తేదీని మార్చడంపై సభలో గల మెత్తారు. ఆఫీస్కు వస్తే ఎంపీటీసీ సభ్యులకు కనీస గౌరవం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను మండలంలో గాని, నియోజకవర్గ కేంద్రంలో గాని అందించాలని రెడ్డిపేట ఎంపీటీసీ రాజగౌడ్ సూచించారు. గిద్ద గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరుపై చర్చ జరిగింది. కార్యక్రమంలో జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్రావు, ఎమ్మార్వో రోజా, ఎంపీఓ సవితారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో 88వ మహాజన సభ



సమావేశంలో పాల్గొన్న సంఘ సభ్యులు

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం 88వ మహాజన సభ బుధవారం అధ్యక్షులు కూచి సిద్దు ఆధ్వర్యంలో నిర్వహించారు. విండో సమావేశంలో సెక్రటరీ విటల్ ప్రగతి నివేదిక అందజేశారు. అనంతరం సంఘ సభ్యులు రెండు లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి నివేదించమన్నారు. కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షులు బొట్టు గజేంధర్, డైరెక్టర్లు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

లిక్కర్ పట్టివేత

కేసు నమోదు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెస్లీ నగర్ తండా లో ఎలాంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న లిక్కర్‌ను బుధవారం పట్టుకున్నట్టు తెలిపారు. లిక్కర్ అమ్ముతున్నారనే పక్కా సమాచారం మేరకు డిచ్‌పల్లి ఎస్ఐ మహేష్, సిబ్బందితో కలసి బుధవారం వెస్లీ నగర్ తాండకు వెళ్లారు. లిక్కర్ ను ఎక్కువ ధరకు అమ్ముతున్న వెస్లీ నగర్ తండాకి చెందిన రథోడ్ ప్రకాష్‌ను పట్టుకున్నామని అన్నారు. పంచనామాను నిర్వహించి 7.5 లీటర్ల లిక్కర్ ను స్వాధీనం చేసుకుని మరియు కేసును నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

జహీరాబాద్ స్ధానం కైవసం చేసుకుందాం

23న సన్నాహక సమావేశం : బీజేపీ

నవతెలంగాణ-లింగంపేట్



మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి

ఈనెల 23న ఎల్లారెడ్డి పట్టణంలో జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండల సమీపంలోని డిపిఎల్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి మండల అధ్యక్షులు శక్తి కేంద్రాల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ స్థానం జైరాబాద్ పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 23న ఎల్లారెడ్డి పట్టణంలో జరిగే జహీరాబాద్ పార్లమెంటు సన్నాక సమావేశంలో గ్రామ కమిటీ నుంచి మండల కమిటీ ప్రతి ఒక్కరూ ఇంటింటికి పెద్ద ఎత్తున తరలిరావాలని సన్నగా సమావేశాన్ని విజయం చేయాలని ఆయన సూచించారు. దేశ ప్రజలందరూ మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయలుగా పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన బిబి పటేల్ ఎన్నికల్లో గెలిపించాలని, నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, నియోజకవర్గ నాయకులు నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి లింగారావు, బాపురెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్ బొల్లారం, సాయిలు, మురళి దత్తు, రాములు, రామచందర్, కేంద్రం అధ్యక్షులు మాయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బేస్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఈనెల 10 న కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర జట్టు ఎంపికలో జిల్లా క్రీడాకారులు దీప, కీర్తన (సాంఘిక సంక్షేమ కళాశాల ధర్మారం), దేవిశ్రీ, సింధూజ (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్దపల్లి), వైష్ణవి నిహారిక సాంఘిక సంక్షేమ కళాశాల ఆర్మూర్) లు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ జూనియర్ బేస్‌బాల్ ఛాంపియన్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్ లు తెలిపారు. వీరు ఈనెల 22 నుండి 25 వరకు పంజాబ్ లోని సంగూర్ లో జరగనున్న 31 వ జాతీయ జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులను బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ధర్మారంలో అభినందించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ విద్య సంస్థ లా ప్రాంతీయ అధికారిని అలివేలు, జిల్లా అధికారిని సంగీత, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా బేస్ బాల్ సంఘం కోశాధికారి బొజ్జ మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మర్యంటి గంగా మోహన్, సంఘ సభ్యులు తేజావత్ గంగాధర్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్, పిఈటి జోష్ణ పాల్గొన్నారు.

మానాల మోహన్‌రెడ్డికి సన్మానం



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్‌గా ఎంపికైనందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మానాల మోహన్ రెడ్డిని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బుడ్డపోశెటి, సరిదాస్, నీరడి రవికుమార్, సున్నపు ఒడ్డెనా, రమేష్, నాయక్ ప్రదీప్, నవీన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గురుకులంలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 9 తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నళిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కొడపగల్ గురుకుల పాఠశాల 6వ తరగతి లో బీసీ 1 , మైనారిటీ లో 2 సీట్లు, 7 వ తరగతి లో బీసీ ఒక సీటు, 9వ తరగతి లో బీసీ2 సీట్లు, ఎస్టీలో ఒక సీటు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు www trwreir.ac.in Tswreis .ac.in వెబ్‌సైట్ ద్వారా ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 21న బీఎల్‌వీ సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

హోమ్ ఓటింగ్‌కు 12(డి) దరఖాస్తు ఫారాలను అందించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి రాజా గౌడ్ ఆర్మూర్ అర్బన్ రూరల్ బిఎల్ఓలతో సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో పిడబ్ల్యుడి, 85 సంవత్సరాలు పైబడిన ఓటర్ల జాబితాలు పోలింగ్ బూత్‌ల వారిగా బియల్‌ఓలకు అందజేశారు. ఈ జాబితాలో ఉన్న ఓటర్లందరికీ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో "హెూమ్ ఓటింగ్" ప్రక్రియలో భాగంగా 12(డి) దరఖాస్తు ఫారాలను అందించాలని తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ గజానన్, ఉప తహసిల్దార్ (ఎన్నికలు) కే. పద్మ, సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారంతో ముగిసింది. అధ్యక్ష స్థానానికి తెడ్డు నర్సయ్య, మద్దేపెల్లి మోహన్, చిలుక సుభాష్ కుమార్ ప్రధానకార్యదర్శి స్థానానికి దేవరశెట్టి అరుణ్ కుమార్, బొల్లారం రాజకుమార్, సంయుక్త కార్యదర్శి స్థానానికి మద్దుల గంగారాం, సింధుకర్ చరన్ పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలో ఉపాధ్యక్ష స్థానానికి పోడేటి శంకర్, కోశాధికారి స్థానానికి తుమ్మ సుకేష్, లైబ్రరీ సెక్రెటరీ స్థానానికి సురా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గటడి ఆనంద్ తాళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, జగదీష్, టికె కోనేరు, క్రిష్ణం రాజు, ఐనారి అశోక్, ప్రవీణ్, రమేష్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-బాల్కొండ





మండల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. ఎస్సై గోపి వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున నేషనల్ హైవే 44 ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తిపైనుండి గుర్తు తెలియని వాహనం వెళ్లింది. దీంతో అవ్యక్తి మరణించాడు. ఈ విషయంలో జూనియర్ అసిస్టెంట్ రపల్లి సురేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే బాల్కొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

ఇద్దరు అదృశ్యం

ఒకే గ్రామానికి చెందిన యువతి, యువకుడు మిస్సింగ్

నవతెలంగాణ-ధర్పల్లి





మండలంలోని గుడి తండా పంచాయతీకి చెందిన యువతి, ఓయువకుడు మిస్సింగ్ అయినట్లు ఎస్ఐ విక్రమ్ ఓప్రకటనలో తెలిపారు. యువకుడు మాలావత్ తిరుపతి(22) ఈనెల 18న హైదరాబాద్ వెళ్లివస్తానని చెప్పి ఇంట్లోనుండి వెళ్లి తిరిగి రాలేదని, తండ్రి మాలావత్ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే పంచాయతీకి చెందిన మాలావత్ శ్రావణి (20) ఈనెల 18న జిల్లా కేంద్రంలో ఓఆసుపత్రిలో నర్సింగ్ చేసిన సర్టిఫికెట్ తీసుకొని వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. అమ్మాయి తండ్రి మాలావత్ బాలు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇరువురు ఒకే తండాకు చెందిన వారు కావడం ప్రేమించుకొని పెద్దలు పెళ్ళికి నిరాకరించడంతో వెళ్లిపోయారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు మాలావత్ వర్గానికి చెందినవారు కావడం వల్లనే పెద్దల నిరాకరణ అయి ఉండవచ్చుని అంటున్నారు.

768 జీవాలకు గాలుకుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్



టీకాలు వేస్తున్న పశువైద్యులు

మండలం లోని మానిక్ బండారు గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యులు కిరణ్ దేశ్ పాండే, ఉమమా సాహేర్ అధ్వర్యంలో బుధవారం వేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 768 పశువులకు టీకాలు వేశామన్నరు. రైతులు తమ పశువులకు తప్పకుండా వ్యాధి నివారణ టీకాలను వేయించాలని తెలిపారు. విఎల్‌ఓ వినీత, జేవిఓ గంగ జమున, విఏ అహ్మద్ పాషా, గోపాల మిత్ర సుదీర్, వ్యాక్సినటార్ జైల్ సింగ్, సిబ్బంది శ్రీను, గంగాధర్, పుష్ప, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.